www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శుక్రవారం
27-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 95
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## గుమ్మడిదలలో సకుటుంబ సమేతంగా శ్రీరాముడు

- నూతన ఆలయానికి వైభవం
- 16 కోట్లతో రాతి నిర్మాణంలో కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం
- నలుగురు అన్నదమ్ముల సతీమణులతో విగ్రహాలు
- అరుదైన దర్శనం
- శ్రీరామనవమి సందర్భంగా ఘనంగా కళ్యాణోత్సవ ఏర్పాట్లు

4





# శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

- శాస్త్రోక్తంగా అగ్ని ప్రతిష్ఠ
- భారీగా హాజరైన భక్తజనం
- పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటి

## వైభవంగా ధ్వజా రోహణం





శ్రీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న 50వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజా రోహణం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవిఘ్నాలు చోటు చేసుకోకుండా, ఆలయానికి రక్షణగా ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతం భగవదారాధన, సేవాకాలం, బాలభోగం, నివేదన, మంగళ శాసనం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అనంతరం అవిఘ్నాలు కలగకుండా ఉండడానికి సేనాధిపతి విఘనాశకుడు అయినా నా విశ్వక్ కేసర్ రచన చేశారు. కర్మణ పుణ్యావా వచన, కుంభ వాహన, మండల ఆరాధన, తోరణ ఆరాధన నిర్వహించారు. అనంతరం దీక్షకు అగ్ని మథనం గావించి అగ్ని ప్రతిష్టాపన జరిపించి హోమం కార్యక్రమం చేపట్టారు.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

3



## సర్పంచ్ భర్త కక్ష్యగట్టి వేదిస్తున్నాడు

- అక్రమంగా తాన ప్రహరీ గోడను కూల్చారు
- భార్య సర్పంచైతే పెత్తనమంతా భర్తదే
- పంచాయితీ సెక్రెటరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు
- నాగులపల్లి సర్పంచ్ అభ్యర్థి పుష్పలత శ్రీశైలం యాదవ్
- కలెక్టరేట్ ముందు నిరసన, కలెక్టర్, ఎస్పీ, డిపిఓ లకు వినతి

2



## హైడ్రా అడుగులు.. రెవెన్యూ పరుగులు!

2





- కబ్జాలు చేస్తే తాటతీస్తా... తహసిల్దార్ హెచ్చరిక
- అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్ గర్జన
- రెవిన్యూ అధికారుల పర్యవేక్షణలో ఆపరేషన్
- హైడ్రా చర్యలతో వేగం పెంచిన రెవిన్యూ శాఖ

అమీన్ పూర్, మార్చి 26(సిరి న్యూస్): అమీన్ పూర్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు జోరుగా చేపట్టారు. ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ తన బృందంతో కలిసి అమీన్పూర్ లో పర్యటించారు. పలు సర్వే నంబర్లల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వ భూముల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను సర్వే చేపట్టి గుర్తించి కూల్చివేతలు చేపట్టాలని ఆదేశించారు. గురువారం తహసిల్దార్ వెంకటేష్ ఆదేశాల మేరకు ఆర్ఐ సంగీత ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో కబ్జాలను గుర్తించి బుల్డోజర్ తో కూల్చివేతలు చేపట్టారు. ఏలాంటి ఒత్తిడిలకు లొంగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ముక్తకంఠంతో తెలిపారు.

## లేఔట్ లోని పార్కు స్థలాలు రోడ్లను కాపాడిన హైడ్రా

- పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్
- 47840 గజాల పార్కులు, రహదారులకు విముక్తి

2



# హైడ్రా అడుగులు.. రెవెన్యూ పరుగులు!



- కబ్జాలు చేస్తే తాటతీస్తా... తహసిల్దార్ హెచ్చరిక
- అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్ గర్జన
- రెవిన్యూ అధికారుల పర్యవేక్షణలో ఆపరేషన్
- హైడ్రా చర్యలతో వేగం పెంచిన రెవిన్యూ శాఖ

**అమీన్ పూర్, మార్చి 26(సిరి న్యూస్):** అమీన్ పూర్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు జోరుగా చేపట్టారు. ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ తన బృందంతో కలిసి అమీన్పూర్ లో పర్యటించారు. పలు సర్వే నంబర్లల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వ భూముల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను సర్వే చేపట్టి గుర్తించి కూల్చివేతలు చేపట్టాలని ఆదేశించారు. గురువారం తహసిల్దార్ వెంకటేష్ ఆదేశాల మేరకు ఆర్ఐ సంగీత ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో కబ్జాలను గుర్తించి బుల్డోజర్ తో కూల్చివేతలు చేపట్టారు. ఏలాంటి ఒత్తిడిలకు లొంగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ముక్త కంఠంతో తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేయడం జరిగిందన్నారు. హైడ్రా, రెవెన్యూ సంయుక్త చర్యలతో భారీ కూల్చేతలు చేశామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సర్వే నంబర్ 993 చేపట్టిన నిర్మాణాలను నేలమట్టం చేయడం జరిగిందన్నారు. సర్వే నంబర్ 823 అమీన్పూర్ విలేజ్ లో వెలసిన నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేయడం జరిగిందని తహసీల్దార్ వెంకటేశ్ తెలిపారు.






# లేఔట్ లోని పార్కు స్థలాలు రోడ్లను కాపాడిన హైడ్రా




- పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్
- బుధవారం పరిశీలన.. గురువారం ఆక్రమణలు తొలగింపు
- 47840 గజాల పార్కులు, రహదారులకు విముక్తి

**పటాన్ చెరు, సిరిన్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 92 ఎకరాల పరిధిలో వేసిన లే ఔట్‌లో పార్కులతో పాటు రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను భారీయెత్తున స్వాధీనం చేసుకుంది. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు అందింది.. బుధవారం క్షేత్రస్థాయిలో హైడ్రా అధికారులు పరిశీలించారు.. గురువారం ఆక్రమణలను తొలగించారు. పాటిఘనాపూర్‌లో 92 ఎకరాల మేర ఆనందనగర్ కాలనీ పేరిట లే ఔట్‌ను 1980లో వేశారు. 1109 ప్లాట్లతో ఉన్న లే ఔట్‌ను తర్వాత వ్యవసాయ భూమిగా చిత్రించి పాస్‌బుక్‌లు సృష్టించి వేరేవాళ్లకు అమ్మకాలు చేపట్టినట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి లే ఔట్‌ను నిర్ధారించారు. లే ఔట్ ప్రకారం రహదారులు, పార్కుల స్థలాలు కబ్జాలైనట్టు గుర్తించారు. పార్కులు, రహదారులు కలిపి మొత్తం 47840 గజాల మేర ప్రీకాస్ట్ బ్రిక్స్‌తో వేసిన ప్రహరీలతో పాటు షెడ్డులను హైడ్రా అధికారులు తొలగించారు. పార్కు స్థలాలుగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు. రహద ారులుగా పేర్కొంటూ హద్దులు నిర్ధారించారు. పార్కు స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు.



# శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

## నేడు కోదండ రామాలయం లో రాములోరి కళ్యాణం

- వైభవంగా ధ్వజా రోహణం
- శాస్త్రోక్తంగా అగ్ని ప్రతిష్ట
- భారీగా హాజరైన భక్తజనం
- పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటి





**మెదక్ ప్రతినిధి, మార్చి26(సిరి న్యూస్)** శ్రీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న 50వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజా రోహణం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవిఘ్నాలు చోటు చేసుకోకుండా, ఆలయానికి రక్షణగా ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతం భగవదారాధన, సేవాకాలం, బాలభోగం, నివేదన, మంగళ శాసనం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అనంతరం అవిఘ్నాలు కలగకుండా ఉండడానికి సేనాధిపతి విఘునాశకుడు అయినా నా విశ్వక్ కేసర్ రచన చేశారు. కర్మణ పుణ్యావా వచన, కుంభ వాహన, మండల ఆరాధన, తోరణ ఆరాధన నిర్వహించారు. అనంతరం దీక్షకు అగ్ని మథనం గావించి అగ్ని ప్రతిష్ఠాపన జరిపించి హోమం కార్యక్రమం చేపట్టారు.




### ప్రత్యేక ఆహ్వానం..

ముందుగా ప్రధాన ఆలయం నుంచి వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు మధ్య సమస్త రాజా లాంఛనాలతో చిరు కల్యాణ ఉత్సవ మూర్తులైన శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారిని ప్రధాన ఆలయం చుట్టూ ప్రదిక్షణ చేయించి ధ్వజస్తంభం వద్దకు తొడ్కొని వచ్చారు. యాగశాల నుంచి గడపటాన్ని ఆలయం చుట్టూ ముమ్మార్లు ప్రదిక్షణ జరిపించి, అర్చక పరిచారక వేద పండితులు తీసుకొని రాగా బ్రహ్మోత్సవ రక్షణ నిమిత్తం గరుడలార్డ్ ను ఆహ్వానించి ఆరాధన చేశారు. గరుడ మహా సంకల్పం, మంగళాష్టకాలును అర్చకులు పఠించగా మంగళ వాయిద్యం ఘోష నడుము గరుడ పటాన్ని పైకి ఎగురవేశారు. అనంతరం బలిహరణం కార్యక్రమాన్ని నిర్వహించారు సంతానం లేని వారికి అందజేశారు ఈ ముద్ద తీసుకున్న వారికి సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో ప్రసాదం స్వీకరించేందుకు మహిళలు ఆసక్తి చూపారు. సాయంత్రం దేవత్యోహ్యానము, భేరీ పూజ ఆరగింపు, తీర్థప్రసాద వితరణ తదిత కార్యక్రమాలు ఈ ఉత్సవమూర్తులు తో పాటు ఎనిమిది దిక్కుల బలిహరణం చేశారు.

### కన్నుల పండుగగా జరగనున్న కళ్యాణం..

మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. రంగురంగుల పూలు, స్వాగత తోరణాలతో పెళ్లి వేడుకకు ముస్తాబైంది. ముత్యాల ముగ్గులు, తీరొక్క పూలతో అలంకరించిన పెళ్లి మండపం కల్యాణ క్రతువుకు సిద్ధమైంది. సిరి కల్యాణపు తిలకం, బుగ్గన చుక్క పాదాలకు పారాణితో వరుడు రామయ్య, కస్తూరి నామము, పూలజడ, బుగ్గన చుక్కతో వధువు సీతమ్మ తల్లి పెళ్లికి ముస్తాబయ్యారు. ఉదయం 9 గం. తిరుకల్యాణ మహోత్సవంతో కల్యాణ క్రతువు ప్రారంభంకానుంది. 10 గంటల ఎదుర్కోలు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాములోరి పెండ్లి జరగనుంది. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, పాల్గొననున్నారు. ఈ వేడుకలకు సుమారు పదివేలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లను ఆలయ కమిటి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటి చైర్మన్ బండ నరేందర్, సభ్యులు బాల్ రాజ్, పురుషోత్తం, నందిని శ్రీనివాస్, నగరం మల్లేశం, బద్రినాథ్, సకిలం శ్రీను, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ భర్త కక్ష్యగట్టి వేదిస్తున్నాడు



- అక్రమంగా తాన ప్రహరీ గోడను కూల్చారు
- భార్య సర్పంచైతే పెత్తనమంతా భర్తదే
- పంంచాయితీ సెక్రెటరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు
- నాగులపల్లి సర్పంచ్ అభ్యర్థి పుష్పలత శ్రీశైలం యాదవ్
- కలెక్టరెట్ ముందు నిరసన, కలెక్టర్, ఎస్పీ, డిపిఓ లకు వినతి

**మెదక్ ప్రతినిధి, మార్చి26(సిరి న్యూస్)** సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేశాననే అక్కసుతో కక్ష్యగట్టి సర్పంచ్ శ్రీలత భర్త శ్రీనివాస్ రెడ్డి తనను, ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన వారందరిని వేదిస్తున్నారని తూప్రాన్ మండలం నాగులపల్లి సర్పంచ్ అభ్యర్థి యేశబోయిన పుష్పలత శ్రీశైలం యాదవ్ ఆరోపించారు. తన ఇంటి స్థలంలో కట్టుకున్న ప్రహరీ గోడను అమానుషంగా కూల్చివేశారని ఆరోపిస్తూ గురువారం మెదక్ కలెక్టరెట్ ఎదుట గ్రామస్తులతో కలిసి నిరసన తెలిపారు. గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై ఆమె జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ శ్రీనివాస్ రావ్, జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగులపల్లి గ్రామానికి సర్పంచ్ మహిళ అయితే పెత్తనమంతా భర్త శ్రీనివాస్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. తాను తక్కువ రెబల్ గా పోటీచేసి తక్కువ ఓట్లతో ఓడిపోయానన్నారు. పంచాయితీ కార్యదర్శి సంతోష్ సైతం ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. తన ఫ్యానల్ తరుపన గెలిచిన వార్డు సభ్యులకు గ్రామ పంచాయితీ నుంచి ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు.ఎన్నికల్లో తన వెంట ఉన్న వాళ్లకు గ్రామ పరిధిలో ఉన్న కంపెనీ ల్లో కూలికి సైతం పోకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కూలీ చేసుకుంటేనే పూట గడిసె వారిపై తమ మీద ఉన్న అక్కసుతో వారి పొట్టగొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు.శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున మట్టి దందా చేస్తున్నారని పోలీసులకు చెబితే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేస్తున్న పంచాయితీ లో జరిగే అక్రమాలపై నిలదీస్తూనే ఉంటామన్నారు. తనను నమ్ముకున్న గ్రామ ప్రజల కోసం ఎంత దూరమైన వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున నాగులపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



# గుమ్మడిదలలో సకుటుంబ సమేతంగా శ్రీరాముడు

- నూతన ఆలయానికి వైభవం
- 16 కోట్లతో రాతి నిర్మాణంలో కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం
- నలుగురు అన్నదమ్ముల సతీమణులతో విగ్రహాలు
- అరుదైన దర్శనం
- శ్రీరామనవమి సందర్భంగా ఘనంగా కళ్యాణోత్సవ ఏర్పాట్లు

**గుమ్మడిదల, మార్చి 26 (సిరి న్యూస్):** "శ్రీరామ జయరామ" అంటూ భక్తుల భజనలతో గుమ్మడిదల ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగుతోంది. శ్రీరామనవమి సందర్భంగా సీతారామ స్వామి కళ్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని పురాతన శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం పునర్నిర్మాణంతో కొత్త రూపుదిద్దుకుంటోంది. గ్రామస్తుల సహకారం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల ప్రోత్సాహంతో సుమారు రూ.16 కోట్ల అంచనా వ్యయంతో రాతి నిర్మాణంలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.



## అరుదైన విగ్రహాల ప్రత్యేకత

సాధారణంగా సీతారామలక్ష్మణ సమేతంగా ఆంజనేయస్వామి విగ్రహాలు దర్శనమిస్తాయి. అయితే గుమ్మడిదలలో మాత్రం శ్రీరాముడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు తమ సతీమణులతో కలిసి సకుటుంబ సమేతంగా వెలసిన విగ్రహాలు ఉండటం ప్రత్యేకతగా నిలుస్తోంది. రాముడు-సీత ముందుభాగంలో ఉండగా, లక్ష్మణుడు విల్లుతో నిలబడి ఉంటాడు. భరతుడు, శత్రుఘ్నుడు తమ తమ లక్షణాలతో ప్రత్యేకంగా దర్శనమిస్తారు. అయితే రాముడి పరమభక్తుడు అయిన హనుమంతుడు ఆలయం వెలుపల ప్రత్యేకంగా ప్రతిష్ఠించబడటం విశేషం. ఈ ఆలయం సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని స్థానికులు చెబుతున్నారు. నల్ల రాయితో తయారు చేసిన విగ్రహాలు, తోరణాలు పురాతన శిల్పకళను ప్రతిబింబిస్తున్నాయి.

### శ్రీరామనవమి కళ్యాణోత్సవం

శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, ఆలయంలో కళ్యాణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.



# గుమ్మడిదల మున్సిపాలిటీ బడ్జెట్‌కు ఆమోదం

- రూ.1365.85 లక్షల అంచనా
- బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్
- అభివృద్ధి పనులకు ప్రాధాన్యం: చైర్‌పర్సన్ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, మార్చి 26 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.1365.85 లక్షల అంచనా బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ బడ్జెట్‌ను సమగ్రంగా చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి కీలక రంగాలకు తగిన నిధులు కేటాయించినట్లు వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక విధానాలను అమలు చేయడంపై దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి వార్డులో అభివృద్ధి సమానంగా జరిగేలా ప్రణాళికలు రూపొందించామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టనున్నట్లు తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకతకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తామని, చేపట్టే పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ముఖ్యమని, ప్రజలు తమ సూచనలు అందిస్తూ మున్సిపాలిటీతో సహకరించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ రూపకల్పనలో అన్ని వర్గాల అవసరాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ దశరథ మాట్లాడుతూ బడ్జెట్ అమలులో పారదర్శకత పాటిస్తూ, నిధుల సరైన వినియోగం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పలు అభివృద్ధి అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ, రాజశేఖర్, నిర్మల, మురళి, రాధిక, కిషన్, సంజీవరెడ్డి, సోనీ, గౌసియా, మాధవి, నరేందర్ రెడ్డి, రమేష్, ప్రమీల, జైపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, రాజిరెడ్డి, వరలక్ష్మి, విజయలక్ష్మి, చక్రపాణి, పద్మ మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.





# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ ప్రతినిధి, మార్చి26(సిరి న్యూస్)** జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ప్రతిమా సింగ్ హెచ్చరించారు.జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసి తో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్ 1 నుండి 100శాతం ఇసుక సరఫరా "మన ఇసుక వాహనం" ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఇసుక అక్రమంగా ఇసుక రవా ణా చేసే వాహనాలు పట్టుబడితే బైండోవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు.ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణానుఅడ్డుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్ లను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోసంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లాలో ఇంధన కొరత లేదు!

- వదంతులను నమ్మవద్దు
- అడిషనల్ కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి, మార్చి 26(సిరిన్యూస్):** జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ వంటగ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని అడిషనల్ కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, వదంతులను నమ్మవద్దని ఆమె కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ వంటగ్యాస్ నిల్వలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,జిల్లాలో ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, పెట్రోల్ బంక్‌లు మరియు గ్యాస్ ఏజెన్సీలకు సరఫరాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల పెట్రోల్ బంక్‌ల వద్ద కనిపిస్తున్న క్యూలను చూసి కొరత ఉందనే తప్పుడు ప్రచారం జరుగుతోందని, ప్రజలు అలాంటి వదంతులను నమ్మకూడదని సూచించారు. అవసరం లేకుండా ముందస్తుగా నిల్వ చేసుకోవడం వల్లే డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో సాధారణంగా రోజుకు సుమారు 10 వేల ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్స్ ఉండగా, వదంతుల ప్రభావంతో అది 16 వేల వరకు పెరిగిందని తెలిపారు. అయినప్పటికీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, రెగ్యులర్ కోట యథావిధిగా అందుతోందని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్‌ను కంటైనర్లు, డబ్బాలలో తీసుకెళ్లడం చట్టవ్యతిరేకమే కాకుండా ప్రమాదకరమని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, డీలర్ల కార్యకలాపాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎం సివిల్ సప్లై అంబదాస్, ఏఎస్‌వో రాజేశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- రూ. లక్ష జరిమానా విధించిన కోర్టు
- జిల్లా ఎస్పీ డివి. శ్రీనివాస్ రావు

**తూప్రాన్, మార్చి26(సిరి న్యూస్)** మహిళలు, చిన్నారుల పై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం బాలిక పై లైంగిక దాడికి సంబందించిన కేసు వివరాలు జిల్లా ఎస్పీ వెల్లడించారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో 2022లో నమోదైన కేసులో నిందితుడిని కోర్టు దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు వెల్లడించారు.తుప్రాన్ పీఎస్ పరిధిలోని జండపల్లి గ్రామానికి చెందిన సోమగారి భాస్కర్ (27) బాలికపై లైంగిక దాడి పలుపడినట్లు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేశారని తెలిపారు. అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ సమగ్రంగా విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించి, పక్కా ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు.కేసును విచారించిన మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు,జరిమానా మొత్తాన్ని బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు.కేసు విజయవంతంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య, భారోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కే. స్వేత కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ ఎస్సై గంగరాజు, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి. విఠల్, పీసీలు జి. కృష్ణ, సీడిఓ నాగరాజు తదితరులు సమన్వయం చేశారు.ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



## జోగిపేట మున్సిపాలిటీలో కొత్త నల్లా కనెక్షన్ లకు గ్రీన్ సిగ్నల్



- డిపాజిట్ నిర్ణయం పై తర్జన భర్జన రూ.1.06 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం
- అందోలు-జోగిపేట మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మాణం
- అంబేద్కర్ విగ్రహాన్ని మార్చుదామా?

**అందోలు, మార్చి 26, (సిరి న్యూస్)** అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ కింద కొత్త కనెక్షన్‌లు ఇచ్చేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని, కనెక్షన్‌కు డిపాజిట్ ఎంత పెట్టాలన్న విషయమై సమావేశంలో తర్జన భర్జన నడిచింది. కనెక్షన్ లు ఇవ్వాలని మెజార్టీ సభ్యులు ఇందుకు ఆమోదం తెలిపారు. పట్టణంలోని 15వ వార్డులో చాలా మందికి మిషన్ భగీరథ కనెక్షన్‌లు అవసరం ఉన్నాయని వార్డు కౌన్సిలర్ శివశేఖర్ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ చైర్మన్, సభ్యులు పై విధంగా చర్యలు తీసుకోవాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. గురువారం అందోలు-జోగిపేట మున్సిపాలిటీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం చైర్మన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వార్డుల్లో నీటి సమస్యలు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు చైర్మన్ తెలిపారు. మున్సిపల్ అధికారులు 23 అంశాలతో కూడిన ఎజెండా అంశాలపై చర్చించారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, పాత బోర్లలో ఫ్లషింగ్ చేయించాలని, క్లాక్ టవర్ నుంచి రాజరాజేశ్వరీ దేవాలయం వరకు సీసీ రోడ్డును వేయాలని 12వ వార్డు కౌన్సిలర్ కే. సరస్వతి చైర్మన్‌ను కోరారు. ఈ నెల 30వ తేదిన తైబజార్ వేలం పాటను నిర్వహించనున్నట్లు చైర్మన్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో రూ.6 లక్షలతో వీధిలైట్లను కొనుగోలు చేయాలని కమిషనర్ రవీందర్ సూచించారు. 99 రోజులపాటు నిర్వహించే ప్రజాపాలన నిర్వహణ ఖర్చు కోసం వెచ్చించిన రూ.2 లక్షల రూపాయల ఆమోదంపై సభ్యులు అభ్యంతరం తెల్పడంతో వాయిదా వేసారు. ఆయా వార్డుల్లోని వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు గాను రూ.1.06 కోట్లను ఆమోదం తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికిగాను మంజూరైన రూ.64 లక్షలతో వార్డుకు 2,3 బోర్లు వేయించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సభ్యుల ఆమోదంతో చైర్మన్ తెలిపారు. అంబేద్కర్ విగ్రహం రోడ్డులో ఏర్పాటుతో ప్రమాదాలు జోగిపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని నడిరోడ్డుపై ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ విగ్రహాన్ని అనువైన చోట ఏర్పాటు చేసి వాటర్ ఫౌంటేన్, గార్డెన్‌ను ఏర్పాటు చేయాలన్న విషయమై కౌన్సిల్‌లో చైర్మన్, సభ్యులు చర్చించారు. ఇప్పటి వరకు చాలా ప్రమాదాలు జరిగాయని, ప్రాణ నష్టం జరగకముందే చర్యలు తీసుకుంటే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. దళిత సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని పలువురు సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవీందర్, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), కౌన్సిలర్‌లు పి.శివశేఖర్, తొట్ల రామకృష్ణ, ఆర్.నాగరత్నంగౌడ్, పి.శ్రీనివాస్, రాజశేఖర్, అరుణ్, హెచ్. శోభారాణి, కే.సరస్వతి,పిట్ల భాగ్యలక్ష్మి, ఆర్.జ్యోతి, శశికళ, కే.మాధవి, పి.కల్పన, మేఘనతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణోత్సవానికి
# ముస్తాబైన శ్రీ రామాలయం

**పెద్ద శంకరం పేట, మార్చి 26, (సిరి న్యూస్):** <పట్టణం లోని శ్రీ రామ మందిరం నేటి రామ నవమి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శతాబ్ద చరిత్ర కలిగిన ఈ ఆలయం లో పునః నిర్మాణం తర్వాత జరిగే తొలి శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా నిర్వాహకులు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక శ్రీరామాలయం సీతారాముల కల్యాణోత్సవానికి పూర్తిగా ముస్తాబయ్యింది. ఆలయ ప్రాంగణం, కల్యాణ మండపం, ఎల్ ఈ డీ స్క్రీన్లు కూడా ఏర్పాటు చేశారు. అలాగే చలువ పందిళ్లు, రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేవాలయాన్ని అలంకరించారు. రాత్రి పూట ఆలయం విద్యుత్ దీప కాంతులతో కళకళలాడుతోంది. అర్చకులు, దేవస్థానం కమిటీ చైర్మన్ గుజ్జరి కనక రాజు ఆధ్వర్యంలో భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎప్పటి లా కాకుండా ఈ సారి మరింత ఉత్సాహంగా పనిచేస్తూ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగాలని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ వేడిమి భక్తులకు ఇబ్బందిగా మారకుండా కల్యాణ వేదిక చుట్టూ షామీయానాలు, ఫ్యాన్లు, కొన్ని చోట్ల కూలర్లు కూడా ఏర్పాటు చేశారు. సీతమ్మరామయ్య విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ,



వస్త్రాలు, ఆభరణాలు కూడా సిద్ధంగా ఉన్నాయి. వివాహ అనంతరం ప్రత్యేకంగా పులి హోరా ప్రసాదం తయారు చేస్తున్నారు. సీతారాముల జంట పెండ్లిని చూసేందుకు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వారే కాకుండా చుట్టూ ప్రక్కల మండలాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆలయం వద్ద పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, సరుకుల విక్రయ స్టాల్స్ కూడా సిద్ధం చేసి ప్రత్యేక వేడుకగా కల్యాణోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.



## ■ ఘనంగా పంచముఖి
# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



**సిరి న్యూస్ జిన్నారం** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, కన్నుల పండుగ నిర్వహించారు అని తెలిపారు.భక్తి శ్రద్దల మధ్య ఘనంగా జరిగిన విగ్రహ ప్రతిష్ట. వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఘనంగా చేపట్టారని అన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. ధర్మం సంస్కృతి పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని ఆయన తెలిపారు ఆధ్యాత్మిక వాతావరణంలో మాదారం గ్రామం మార్మోగిందని కొనియాడారు..ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గడ్డపోతారు మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వెంకటేశం గౌడ్, రాజు గౌడ్ విగ్రహ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం



**గుమ్మడిదల, మార్చి 26 (సిరి న్యూస్):** గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తూ, అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని పఠాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, రామిరెడ్డిబావి, కానుకుంట గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) కింద మంజూరైన పలు అభివృద్ధి పనులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాలలో అంతర్గత రహదారులతో పాటు గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు పరిశ్రమల భాగస్వామ్యంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను కూడా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డీఈ సురేష్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, గ్రామాల సర్పంచులు సామల మైపాల్ రెడ్డి, పెంటారెడ్డి, దుర్గా నర్సింహారావు, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.

## గ్రామశ్రేయస్సే.... నా ఊపిరి

**ఝరాసంఘం, మార్చ్ 26{సిరిన్యూస్ }** ఝరాసంఘం మండలంలో గల కుప్పా నగర్ గ్రామంలో NRGS నిధులతో సి సి రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని సర్పంచ్ రాజ్ కుమార్ స్వామి గారు ప్రారంభించారు.గ్రామంలో నీటి సమస్యను తీర్చే క్రమంలో గత నెల రోజులక్రితం ఎం పి గారి సహాయంతో 3 బోర్లు వేసి మోటార్లు బిగించి నీటి కరువును అధిగామించము అదేవిధంగా నేడు యన్ ఆర్ జి యస్ నిధుల సహకారంతో సి సి రోడ్డును నిర్మిస్తున్నాం.మున్ముందు గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి తీర్చే భాద్యత మాది. యువత రాజకీయ ప్రవేశం చేస్తే ఎలాగుంటదో మా గ్రామాన్ని చూసి ప్రతి ఒక్కరు ఉదాహరణ గా తీసుకోవాలని సర్పంచ్ గారు తెలిపారు మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు రాఘవేంద్ర, గ్రామ వార్డు సభ్యులు రవి,లాలు,కృష్ణ,ప్రకాష్,సంగమేశ్వర్, వేణు, సుధాకర్, యాదగిరి, వెంకట్, నిజముద్దీన్, శివాజీ, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి !



**సంగారెడ్డి, మార్చి 26(సిరిన్యూస్):** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు. అనంతరం ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వంద రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత,కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం మార్క్స్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## దళితుని మరణం పై పోలీసులు సమగ్ర విచారణ చేయాలి

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



**హత్నూర, మార్చి 26,(సిరి న్యూస్)** దళిత యువకుడైన నాయికోటి ప్రభు కిరణ్ మరణం అనుమానాస్పదంగా మరణించడం జరిగింది. మైసగళ్ళ బుచేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు గురువారం మాట్లాడుతూ హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో గత సోమవారం శివ శంకర్ గౌడ్ మద్యం అంటే బీరు తాగుదామని ప్రభు కిరణ్ ను తీసుకెళ్లి రాత్రి సమయంలో ఇద్దరు మద్యం సేవించి ఒక్కడే అతనికి ఇంటికి తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు తెలియకుండా ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి విషయంలో కుటుంబ సభ్యులకు తెలియకుండా సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం అనుమానాస్పదంగా కనిపిస్తుంది. దీంతో మృతి చెందిన ప్రభు కిరణ్ శరీరంపై అక్కడక్కడ మాసిన గాయాలు కనిపిస్తున్నాయి. ఈ మృతి పై పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ 20 సంవత్సరాల దళిత యువకుడు అనుమానాస్పదంగా మరణించడం కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎదిగిన కుమారుడు అనుమానాస్పదంగా మరణించడం కుటుంబానికి తీవ్ర శోకాన్ని మిగిల్చిందనీ అన్నాడు.అంతేకాకుండా ఇట్టి విషయంలో ఎమ్మార్పీఎస్ బృందం భాదిత కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. పోస్టుమార్టం రిపోర్ట్ ఇంకా ఫోరెన్సిక్ ల్యాబ్ నమూనాలు నిష్పక్షపాతంగా జరగాలని పోలీస్ యంత్రాంగం కూడా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఇట్టి విషయంలో ఎమ్మార్పీఎస్ కుటుంబానికి అండగా ఉంటుందని, మాదిగ సమాజం దళిత సమాజం అండగా ఉంటుందని తెలియజేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంధగళ్ళ వీరయ్య , ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు కోర్పోల్ శ్రీహరి, పొట్లగల్ల శంకర్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



**పెద్ద శంకరంపేట, మార్చి 26, (సిరి న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తల సమన్వయంతో వారికి మెరుగైన చికిత్సను అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్, తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ జంగం రేణుక. ప్రోగ్రాం ఆఫీసర్ నవ్య. మండల వైద్యాధికారి షర్ఫోద్దిన్, సిబ్బంది రమణబాయి, సాయిలు, పల్లె దవఖాన వైద్యులు సునీల్, కవిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- రాష్ట్ర ఎస్‌పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్
- జోగిపేటలో ఆర్టిజన్ కార్మికుల ధర్నా



**అందోలు, మార్చి 26, (సిరి న్యూస్)** విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జోగిపేట్ డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్‌పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని, మీటర్ రీడింగ్ వర్కర్లను పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా జేఏసీ కన్వీనర్ దుర్గ్యా నాయక్ కార్మికులకు మద్దతుగా కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్, జోగినాథ్, రాజేందర్, సాయిలు,పవన్, నాగరాజు, సుధాకర్, మల్లేశం, సుధాకర్, హరికృష్ణ, సురేష్,. వాసీం, ముక్లార్ పాష తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం కీలకం

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి, మార్చి 26(సిరిన్యూస్):** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై వివరించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా అర్హత ఉన్న ప్రతి పౌరుని పేరు తప్పకుండా నమోదు కావడం, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితా సిద్ధం కావడం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటు రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను ఈ నెల 30లోగా నియమించి, వారి జాబితాను నియోజకవర్గం వారీగా సమర్పించాలని సూచించారు. బీఎల్ఏల నియామకం పూర్తయిన అనంతరం బూత్ లెవెల్ ఆఫీసర్లు, బీఎల్ఏలకు సంయుక్త సమావేశం నిర్వహించి, ఎస్.ఐ.ఆర్ నిబంధనలు, విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సాఫీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, ఎన్నికల విభాగపు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




### రామాయంపేట నియోజకవర్గ పునరుద్ధరణ కోరుతూ

# రౌండ్ టేబుల్ సమావేశం

**రామాయంపేట, మార్చి 26 (సిరి న్యూస్ )** రామాయంపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ స్థానికంగా ఉన్న వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియను చేపట్టనున్న నేపథ్యంలో, గతంలో ఉన్న రామాయంపేట నియోజకవర్గాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి.

**బిఆర్ఎస్ భారీ ర్యాలీ - తహసీల్దార్‌కు వినతి పత్రం**

గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. 1952 నుండి 2008 వరకు అసెంబ్లీ నియోజకవర్గంగా ఉన్న రామాయంపేట, 2009 పునర్విభజనలో రద్దవ్వడం ఈ ప్రాంత అభివృద్ధికి ఆటంకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం....**

రామాయంపేట అఖిలపక్షం ఆధ్వర్యంలో రామయంపేట పట్టణంలోని ప్రగతి రిసార్ట్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు జర్నలిస్ట్ సంఘాలు, ప్రజాసంఘాలు, యువజన సంఘాలు, దళిత, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. రామాయంపేట నియోజకవర్గ సాధన కోసం పార్టీలాతీతంగా ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ "టంగటూరి అంజయ్య వంటి ముఖ్యమంత్రిని అందించిన ఘన చరిత్ర రామాయంపేటది. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గతంలో ఈ నియోజకవర్గాన్ని అన్యాయంగా రద్దు చేశారు. ఇప్పుడు మళ్ళీ పునర్విభజన అవకాశం వచ్చినందున, కేంద్రం దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే రోహిత్ రావు కూడా ఈ ఉద్యమానికి సహకరించాలని వారు కోరారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, నియోజకవర్గం సాధించే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. యువత కూడా ఈ ఆత్మగౌరవ పోరాటంలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్కే హైమద్, రమేష్, చౌదరి సుప్రభాత రావు, TUWJ(iju) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి జి శ్రీనివాస శర్మ, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి పటేరి రాము, సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మెట్టు గంగారాం బిజెపి నాయకులు చింతల శేఖర్, అవినాష్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్; టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు చౌదరి చరిత, మద్దెల మాధవి, పార్టీ నాయకులు హైమద్, ఉమామహేశ్వర్, అస్నుద్దీన్, చౌదరి సుప్రభాత రావు, దోమకొండ శ్రీనివాస్, మద్దెల రమేష్, శ్రీనివాస్, అల్లడి వెంకటేష్, విద్యకర్ రాజు, బాలు, తాటిపల్లి రామ్ కి తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తాం






**రామాయంపేట, మార్చి 26 (సిరి న్యూస్ )** సహకార బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు అన్ని రకాల రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని సహకార బ్యాంకు మేనేజర్ శ్వేత తెలిపారు. గురువారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రామాయంపేట ఆధ్వర్యంలో మహాజన సభ PIC ఇంచార్జి U. సాయిలు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఇట్టి సభలో 2024-25 అడిట్ రిపోర్ట్ అమోదిస్తూ మరియు 2025-26 వార్షిక సంవత్సర యొక్క జమ ఖర్చులు రైతులకు సంఘ కార్యదర్శి పి. నర్సింలు గారు వివరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం నిర్వహించే వరిధాన్యం, ఎరువుల అమ్మకం గురించి నివేదికలు సమర్పించడం జరిగింది.అలాగే సంఘంలో అందుబాటులో ఉన్న డ్రోన్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇట్టి సభలో రైతులు క్రమం తప్పకుండా మహాజన సభ నిర్వహించాలని కోరారు. ఇంతకు ముందు కూడా మహాసభ నిర్వహించలేదు... అలా జరగకుండా ఉండాలని రైతు లు సూచించారు. అధికారుల పాలనలో ఇప్పుడు క్రమం తప్పకుండా సభలు నిర్వహిస్తామని,మరియు రైతులకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంచుతామని అని తెలిపారు. జిల్లా సహకార బ్యాంక్ మేనేజర్ శ్వేత మాట్లాడుతూ సహకార బ్యాంక్ రైతులకు సేవలు అందించడంలో ఎల్లవేళలా సిద్ధంగా ఉంది. రైతులు కూడా బ్యాంకులో డిపాజిట్స్ చేసి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రాజు, సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణోత్సవాలకు ఆహ్వానం



**గుమ్మడిదల, మార్చి 26 (సిరి న్యూస్):** పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో నిర్వహించనున్న శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని గుమ్మడిదల 13వ వార్డు కౌన్సిలర్ మూడు చింతల నరేందర్ రెడ్డి పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పురాతన ఆలయం స్థలంలో నూతన ఆలయ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మద్దేటి మల్లేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, మేకల యాదగిరి, కమ్మరి సాయి, రాజు పాల్గొన్నారు.

## కుమారుడి వివాహ పత్రిక ను కేటీఆర్‌కు అందజేసిన మాజీ ఎంపీపీ



**పెద్ద శంకరం పేట, మార్చి 26, (సిరి న్యూస్):** వచ్చే నెల 3 వ తేదీన జరిగి తన కుమారుడి వివాహం రోజున తప్పకుండా హాజరు కావాలని పెద్ద శంకరం పేట మండల మాజీ ఎం పీ పీ జంగం శ్రీనివాస్ గురువారం నాడు హైదరాబాద్ లో మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కే. తారక రామారావు ను కలిసి తన కుమారుడి వివాహ పత్రిక ను ఆయన అందజేశారు. నారాయణఖేడ్ తాజా మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి తో కలిసి ఆయన ఈ శుభ లేఖ అందజేశారు. ఆయన వెంట సోదరుడు శ్రీశైలం, నిజాం పేట తాజా మాజీ సర్పంచ్ జగన్ తదితరులు ఉన్నారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు కు సైతం పెళ్లి శుభ లేఖ అందజేశారు

## సెలవులు మంజూరు చేయండి




**పెద్ద శంకరం పేట, మార్చి 26, (సిరి న్యూస్):** గడిచిన వేసవి సెలవులలో ఎస్ సీ ఈ ఆర్ టీ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణా తరగతులకు సంబంధించి అర్హులైన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు (ఆర్జిత సెలవులు), వెంటనే మంజూరు చేయాలని పెద్ద శంకరం పేట తపస్ ఉపాధ్యాయ సంఘం ఎం ఈ ఓ ను కలసి విజ్ఞప్తి చేసింది. అదే విధంగా సెలవు దినాలలో ఎన్నికల విధులు నిర్వహించిన వారికి సి సీ ఎల్ లు వెంటనే మంజూరు చేయాలని తపస్ మండల అధ్యక్షులు సత్య కుమార్ మండల విద్యాధికారి వేణు శేఖర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కి తపస్సృం దం దైనందిని మరియు కాలమానినిలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తపస్ ఉపాధ్యక్షులు గుజ్జరి రవి, మండల ప్రధాన కార్యదర్శి పర్స ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు సచిన్, గౌరవ అధ్యక్షులు కాన్షీరాం జాదవ్, కోశాధికారి లక్ష్మణ్, కార్యదర్శులు బాయికాడి శ్రీనివాస్, ఉదయ్ కుమార్, గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో పట్టా బద్రుల వార్షికోత్సవం..



**రామాయంపేట, మార్చి 26 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలోని మంజీరా పాఠశాలలో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక (పట్టభద్రుల ఉత్సవం) అత్యంత వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్ ఆర్ వో విద్యాసాగర్,డిప్యూటీ Fro శ్రీనివాస్ పాల్గొన్నారు . చిన్నారి విద్యార్థులు పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక విద్య ఒకటో తరగతిలోకి అడుగుపెట్టడం వారి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు.పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే తమ పాఠశాల లక్ష్యమని ప్రిన్సిపల్ సురేష్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని పాఠశాలలో చేయడం దీనికి సహకరించడం చిన్నారులను చూస్తే చాలా ఉత్సాహంగా అనిపిస్తుందని ఎఫ్ ఆర్ వో విద్యాసాగర్ తెలియజేయడం జరిగింది. వాసవి మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలు చేసిన ప్రాజెక్టులు, ఆక్టివిటీలు ఫ్రెండ్స్ తో గడిపిన క్షణాలు పిల్లలందరూ రైమ్స్ రూపంలో నృత్యాల రూపంలో పాటల రూపంలో స్టేజి పైన ప్రదర్శించడం ఆరు సంవత్సరాల వయసులోనే అత్యద్భుతంగా నిర్భయంగా స్టేజి పైన ఉపన్యసించడం అనేది నిజంగా వారి యొక్క గొప్పతనమని చెప్పడం జరిగింది. వారి విజయానికి కారణం ఉపాధ్యాయులు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన తల్లిదండ్రులు అని ఈ సందర్భంగా పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా మని మరియు గ్రాడ్యుయేషన్ అనేది కొత్త జీవితానికి ఆరంభంగా ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీలోకి అడుగుపెడుతూ నిరంతర అభ్యాసం (continuous Learning). మరియు నిజాయితీ సమయస్ఫూర్తి క్రమశిక్షణ ఎంత ఎత్తుకు ఎదిగినా క్రమశిక్షణతో నైతిక విలువలతో ముందుకెళ్లాలని సమాజానికి సేవ చేయడమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని మా దగ్గరికి వచ్చే పిల్లలందరికీ ఈ నైతిక విలువలని నేర్పించడం come to learn Go to serve సమాజానికి సేవ చేయాలని చదువుకున్న చదువు కేవలం ఉన్నతికి కాదు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేటటువంటి విధంగా ఉండాలని ఏ రంగంలో స్థిరపడిన ఆ రంగంలో అత్యుత్తమ స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ విజయాల ద్వారా మరింత గొప్పగా నిలబెట్టాలని ఆశిస్తూ ఈ సంస్థకు మీ విజయాలు మాకు ఆనందాన్నిస్తాయని మీ భవిష్యత్తు అద్భుతంగా ఉండాలని మీ కలలన్నీ నిజం కావాలని మనస్ఫూర్తిగా చిన్నారులను ఆశీర్వదిస్తున్నాను .చదువు చేదుగా ఉంటుంది కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడు తీయగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. మాకు సహకరించినటువంటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, తల్లిదండ్రులకు, పత్రికా విలేకరులకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్, కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, భావన, ప్రజ్ఞ ,శ్రీజ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు 11 మంది విద్యార్థులు







**పాపన్నపేట మార్చి 26 (సిరి న్యూస్):** తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుండి 11 మంది విద్యార్థులు ఫిబ్రవరి 22 న ప్రవేశ పరీక్షలకు హాజరు కాగా రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేసింది. ఈ ఫలితాల్లో శ్రీ సాయి స్కూల్ నుండి మొదటి విడత జాబితాలో 11మంది విద్యార్థులు 5 వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారు. ఈ విజయం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం భాస్కర్, నరేష్, మహేష్, శివలు అభినందించారు.

**నవోదయ కు శ్రీ సాయి స్టూడెంట్ ఎంపిక**

అలాగే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ ఫలితాలు పాపన్నపేట మండలం నార్సింగ్ శ్రీ సాయి స్కూల్ విద్యార్థి వైష్ణవి ఎంపికైంది. గతేడు భానుతేజ నవోదయ ఎంపిక కాగా ఈ సంవత్సరం వైష్ణవి ఎంపిక కావడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

# ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఆత్మీయ ఆతిథ్యం



**గుమ్మడిదల, మార్చి 26 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి తమ నివాసంలో తేనేటి విందు ఏర్పాటు చేసి ఆత్మీయ ఆతిథ్యం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలపై సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కారణం మద్యం, సెల్ఫోన్ అతివేగం





**మెదక్, మార్చి26, (సిరి న్యూస్):** రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అర్రేవ్ అ లీవ్" కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా" అరైవ్-అలైవ్" అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ లలో ప్రజలకు ప్రమాదాల నివారణకు తమవంతుగా ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అరైవ్-అలైవ్ కార్యక్రమంతో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్న తలంపుతో చేపట్టిన వారోత్సవాల్లో బాగంగా మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు గురువారం ప్రజా ప్రతినిధులను సైతం అవగాహన సదస్సులో భాగస్వాములుగా చేయాలన్న తలంపుతో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్టు ఉపయోగించకపోవడం వల్ల జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని తెలియజేశారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉప యోగించొద్దని, సెల్ ఫోన్ లో ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఇఓ శ్రీశైలం,వివిధ గ్రామాల ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, శిక్షకులు పోలీసులు ఉన్నారు.

# మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జనార్ధన్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి, మార్చి26(సిరి న్యూస్)** మెదక్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కే.జనార్ధన్ రెడ్డి 57 ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. గురువారం మెదక్ పట్టణంలోని కోర్టు ఆవరణలో మెదక్ బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. మొత్తం 88 ఓట్లు ఉండగా 85 ఓట్లు పోలయ్యాయి. జనార్ధన్ రెడ్డికి 71, ప్రత్యర్థి రాములుకు 14 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా శ్రీపతిరావు 14 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీపతిరావుకు 49, వినోద్ కుమార్ కు 35, నోటా 1 వచ్చాయి. ఉపాధ్యక్షులుగా శోభన్ గౌడ్ 5 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శోభన్ గౌడ్ కు 45, పాండుకు 40 ఓట్లు వచ్చాయి. కార్యవర్గ సభ్యులుగా కె ఎల్ ఎన్ దత్తు (75), ప్రశాంత్ (64), అసిఫ్ హుస్సేన్ (63) గెలుపొందారు. ఏకగ్రీవంగా సంయుక్త కార్యదర్శిగా వేణు గోపాల్ చారి, గ్రంథాలయ కార్యదర్శిగా డి. రమేష్, కోశాధికారిగా నర్సింలు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా రవి గౌడ్, మహిళా కార్యవర్గ సభ్యులుగా మమత, మంజుల ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శిరిగి ప్రభాకర్ ప్రకటించారు. గెలుపొందిన వారికీ తోటి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణం



**మెదక్,మార్చి26(సిరి న్యూస్):** మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం రోజు పాతూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మహా సుదర్శన యాగం, అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామీ కల్యాణ మహోత్సవం ఆలయ పూజారి చెరువు పల్లి విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది.ఉదయం 08.00గం.కు గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ వాస్తు ఆరాధన, మహా సుదర్శన యాగం, అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణం జరిగింది.కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.